

బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో సత్తా చాటిన పీలేరు విద్యార్థులు



ప్రతిభ చూపిన విద్యార్థులతో కరాటే మాస్టర్

ప్రజాశక్తి-పీలేరు: మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ గ్రేటింగ్ పరీక్షల్లో పీలేరు విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని కరాటే మాస్టర్ ఇనాముల్ హక్ తెలిపారు. ఆదివారం యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మదనపల్లి ప్రధాన శాఖలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు జరిగాయి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు, పుంగనూరు, మదనపల్లి ప్రాంతాలకు చెందిన 20 మంది విద్యా ర్థులు హాజరయ్యారని, వారికి సంస్థ వ్యవస్థాపకులు సతీష్ యోధ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించా రన్నారు. పీలేరు యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు గీతశ్రీ పర్పుల్ కలర్ బెల్టు, షావన్, వెనూహ్య, సుజల, అర్ష్ అలీ, పార్థవ్ ఎల్లోబెల్ట్ లు, వికాస్ బ్రౌన్ కలర్ బెల్ట్ సాధించారని చెప్పారు. కరాటేలో ఒక్కొక్క బెల్ట్ ఒక్కొక్క స్థాయిని సూచిస్తుందని, బెల్ట్ స్థాయి పెరిగే కొద్దీ శిక్షణ కూడా కఠినంగా ఉంటుందని కరాటే మాస్టర్ పేర్కొన్నారు.

కొలత..కలత

- జిల్లాలో వస్తువుల విక్రయాల్లో మోసం
- వినియోగదారులను దోపిడీ చేస్తున్న వ్యాపారస్తులు
- పట్టని తూనికలు, కొలతల శాఖ అధికారులు



ప్రజాశక్తి-రాయచోటి

కాసుల దాహంతో వ్యాపారులు చేస్తున్న మోసం.. కళ్లు మూసుకొని నిద్ర నటిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వెరసి వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిత్యావసరాల వస్తువుల తూకాల్లో పట్టు తప్పుతున్నా.. వ్యాపారుల మోసాలను నియంత్రించేందుకు చట్టాలున్నా.. ప్రజల్లో అవగాహన కొరవడడం అవరోధంగా మారింది. ఎవరికి వారే తమకెందుకు అనే ధోరణిలో ఉండటం వల్ల వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్నట్లు తెలుస్తోంది. తనిఖీలు చేయాల్సిన అధికారుల జాడ పత్తా లేకపోవడంతో వ్యాపారుల మోసాలకు అంతే లేకుండా పోయింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అడుగడునా వినియోగదారులను ఏమార్చి దోచుకుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కేవలం కొలతల రాళ్ళకు ముద్రలు వేసి వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినివస్తున్నాయి

జిల్లాలో ప్రతినిత్యం సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారు నిత్యావసరాలు, కూరగాయలు తీసుకుంటూ ఉంటారు. గతంలో తక్కెడల ద్వారా కాల్ కిలో, అర కిలో, కిలో రాళ్లతో వస్తువులను తూచేవారు. టెక్నాలజీ పెరగడంతో వ్యాపారస్తులు ప్రస్తుతం ఎలక్ట్రానిక్ తూకాల మిషన్ రావడంతో దోపిడీకి అంతులేకుండా పోయింది. వారి చేతుల్లోనే బటన్ ఉండడంతో చదువురాని వారిని సులభంగా మోసం చేసేందుకు వ్యాపార అసలు కుట్రకు పాల్పడుతున్నారు. ధర తగ్గించే అడిగితే తూకంలో మోసం చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. ప్రజలు నిత్యం నిత్యావసర సరుకులు, కూరగాయలు, స్వీట్లు, పండ్లు, పూలు, చికెన్, మటన్, సిమెంట్, ఇనుము వంటి వస్తువులను కొనుగోలు చేస్తూ ఉంటారు. కొలతలతో ప్రతి వస్తువుపై 150-200 గ్రాముల వరకు కొలతలు తక్కువగా ఉన్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. గతంలో తూనికలు, కొలతల అధికారులు తనిఖీలకు వచ్చి తూకాలు సరిగా ఉన్నాయా లేదా చూసేవారు. ప్రస్తుతం వారి జాడ ఇప్పుడు అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గలు ఉండగా ఎక్కడ కూడా కనబడడం లేదు. కనీసం సంవత్సరంలో ఒక్కసారి కూడా వారు తనిఖీలకు వచ్చిన పాపాన పోవట్లేదు. ఈ కార్యాలయం ఎక్కడ ఉంటుందో కూడా తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారు. సంబంధిత అధికారులు వస్తున్నారా లేదా అన్న విషయం కూడా తెలియడం లేదు. తూకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు చేతులు ఎత్తేసి తనిఖీలు చేయకుండా నిద్ర వ్యవస్థలో ఉన్నారు. జిల్లాలో తూనికల అధికారులు ఎక్కడ కూడా ప్రజలకు అవగాహన కల్పించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధం దుకాణాలలో తనిఖీలు నిర్వహించి సరైన కొలతలకు వస్తువులను ప్రజలు కోరుతున్నారు.

ప్రతి వస్తువు తక్కువుగా వస్తుంది

నిత్యం కొనుగోలు చేసే సరుకులు, కూరగాయలు, ఇతర వస్తువుల తూకాల్లో మోసం జరుగుతోంది. గతంలో రాళ్లతో వస్తువులను కొలిచేవారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు రావడంతో వాటితో కొలతలు వేస్తున్నారు. చూడడానికి మాత్రమే ఎలక్ట్రానిక్ మిషన్లో బరువు కనబడుతుంది. వస్తువులు తీసుకున్న తర్వాత అవి ప్రతి వస్తువులను గతంలో పోలిస్తే తక్కువగా కనిపిస్తున్నాయి.

- రెడ్డప్ప, వినియోగదారుడు, రాయచోటి.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

జిల్లాలో ఎవరైనా తూకాలలో తేడా ఉందని వినియోగదారుల ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లా వ్యాప్తంగా 30 మండలాల్లో కూడా తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తూ ఉంటాం. జిల్లాలో తూకాలలో తేడా, అధిక రేట్లకు వస్తువులు అమ్మితే వినియోగదారులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే దుకాణాలపై కేసు నమోదు చేసి వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ఎన్.నాగరాజు, ఇన్‌స్పెక్టర్, తూనికలు, కొలతల శాఖ, రాయచోటి.

బిసిల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం బిసిల సంక్షేమానికి పెద్దపెద్ద వేస్తోందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ పంక్షన్ హాలులో జాతీయ బిసి సంక్షేమ సంఘం మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయ్యారైన మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల పక్షపాతిగా వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడు బిసిల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. యడం జరిగిందన్నారు. బిసిల సహాయ సహకారాల వల్ల కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో ఘన విజయం సాధించిందన్నారు. రాబోయే రోజులలో బిసిలకు ఎంపిటిసి, జడ్‌పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని రాయచోటి నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమంలో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. రాబోయే రోజులలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిసిలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిసి గర్జన ఏర్పాటు చేసి వారి హక్కులు వారి పోరాటాలకు విశేష కృషి చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన వైసిపి ప్రభుత్వం బిసిలకు ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా వారిని వాడుకొని వదిలేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని బిసిలు తమ మీద చూపిన అభిమానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బిసిల సంక్షేమానికి కృషి చేసే ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలోని బిసి నాయకులు, వివిధ కుల పెద్దలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయానికి రాష్ట్రంలోని టిడిపి, వైసిపిల కుమ్మక్కు రాజకీయాలే కారణమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ విమర్శించారు. ఆదివారం కడప నగరంలోని రామకృష్ణనగర్‌లోని సిపిఎం వైఎస్ఆర్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వైఎస్ఆర్ జిల్లాలో స్టీల్‌ప్లాంట్ మొదలుకుని, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, రాజధానికి అమరావతి నిర్మాణానికి సైతం అప్పురూపంలో మాత్రమే విధిలింపులు చేసిందన్నారు. వైసిపి హయాంలో బటన్ నొక్కుడు రాజకీయాలతో విదిలింపులు చేసి, బటన్ నొక్కుడు ముసుగులో దోపిడీ రాజకీయాలు చేశారని విమర్శించారు. కరువు, నిరుద్యోగం, వరదలకు తావే లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2020 విజన్ డాక్యుమెంట్ స్థానంలో 2047 విజన్ డాక్యుమెంట్ పేరుతో కలలో తేలియాడే భ్రమలు కల్పిస్తున్నారన్నారు. మోసపూరిత రాజకీయాల కారణంగానే 2019లో తోకకత్తిరించారని గ్రహించాలని తెలిపారు. సాగునీరు మొదలుకుని రహదారులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల వరకు ప్రయివేటు జపం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి కుమ్మక్కు రాజకీయాల్లో మునిగిన నేపథ్యంలో బిజెపి తమ కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వేగవంతం చేయడానికి గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదానీ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధికార టిడిపి లోపాయికారీగా అంగీకరిస్తున్నట్లు ఉందన్నారు. గత వైసిపి హయాంలో కుదిరిన రూ.150 కోట్ల అక్రమ అదానీ ఒప్పందాలను రద్దు చేయకపోవడంలోని ఆంతర్యమేమిటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లోని హూతి, కుకీ జాతి ప్రజల మధ్య ఆయుధాలతో యుద్ధం చేయాల్సిన దుస్థితికి కేంద్ర, రాష్ట్రాల్లోని బజెపి సర్కార్లే కారణమని ఆరోపించారు. కుంభమేళా పేరుతో నిర్వహిస్తున్న హిందు ఆదిపత్య రాజకీయాలతో తొక్కిసలాటలతో పదుల సంఖ్యలో మనుషులు చనిపోవడానికి బిజెపి సర్కార్ల అసమర్థ నిర్వాకమే కారణమని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.రామ్మోహన్, బి.మనోహర్, జి.శివకుమార్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, దస్తగిరిరెడ్డి, చాంద్‌బాషా, శ్రీనివాసులు, గౌసియా బేగం సీనియర్ నాయకులు ఐఎన్ సుబ్బమ్మ, నాయకులు చంద్రారెడ్డి, భైరవ ప్రసాద్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు చిన్ని, శివ, బాబు పాల్గొన్నారు

పల్లెల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ పి.వి.ప్రసన్నకుమార్





ప్రజాశక్తి-రాయచోటి

పల్లెల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం. వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్‌లో ప్రస్తుతం ఎలాంటి పనులు నిర్వహిస్తున్నారో, నీటిని ఎలా పొదుపు చేసుకోవాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ జిల్లా అధికారి పి.వి.ప్రసన్నకుమార్ వివరించారు.

జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాల వివరాలు తెలపండి?

జిల్లాలో రెండు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 8 సబ్ డివిజన్ కార్యాలయలు ఉన్నాయి. రాజంపేట, మదనపల్లెలో ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి. రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లె, తంబళ్లపల్లి, వాల్మీకిపురం, పీలేరులో ఉప కార్యాలయాలు ఉన్నాయి.

ప్రస్తుతం జరుగుతున్న పనులు వివరాలు తెలపండి?

జిల్లాలో జల్ జీవన్ మిషన్, డిఎంఎఫ్, ఎంపిఎల్ఎడిఎస్, ఎస్‌బిఎం(జి), అంగన్వాడీ సెంటర్లలో తాగునీరు, మరుగుదొడ్ల పనులు జరుగుతున్నాయి.

జల్ జీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం ఏమిటి?

జిల్లాలో ప్రతి గ్రామీణ కుటుంబానికి ఫంక్షనల్ హౌస్‌హోల్డ్ ట్యాప్ కనెక్షన్ (ఎఫ్‌హెచ్‌టిసి) ద్వారా తగిన పరిమాణంలో, నిర్దేశించిన నాణ్యతతో క్రమ పద్ధతిలో నీటి సరఫరా అందించడం జల్ జీవన్ ముఖ్య ఉద్దేశం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత బడ్జెట్ మంజూరు చేశాయి?

జిల్లాకు జల్ జీవన్ మిషన్ (జెజెఎం, హౌసింగ్ ప్రోగ్రాం) పథకం కింద 8418 పనులు కాను రూ.480.03 కోట్లు మంజూరైంది. కేంద్ర ప్రభుత్వం 50 శాతం రూ.240.015 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రూ.240.015 కోట్లు జల్ జీవన్ మిషన్ పథకం కింద మంజూరయ్యాయి.

జలజీవన్ మిషన్ పనులు ఎంత వరకు చేశారు?

జల్ జీవన్ మిషన్ (జెజెఎం, హౌసింగ్ ప్రోగ్రాం) పథకం కింద మొత్తం 840 పనుల కు గాను రూ.480.03 కోట్లు మంజూరైంది. జిఒఎంఎస్ నెంబర్ 73 ప్రకారం జిల్లాలో రూ.389.13 కోట్ల విలువ గల 4772 పనులు రద్దయ్యాయి. రూ.120.90 కోట్ల విలువగల 3646 పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులకు గాను 3074 పనులు పూర్తయ్యాయి. 572 పనులు పురోగతిలో ఉన్నాయి.

గ్రామీణ స్థాయిలో ట్యాంకులను పరిశుభ్రత చేస్తున్నారా?

గ్రామీణ స్థాయిలో ట్యాంకర్లను పరిశుభ్ర పరిచే భాద్యత పంచాయతీ సెక్రటరీ, జిల్లా పంచాయతీ అధికారులది. ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేయాలి. వాటి ని ఎఇలు పర్యవేక్షిస్తారు. గ్రామాలలోని ట్యాంకులను ప్రతి నేల శుభ్రం చేస్తారు.

సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న వారితోనే విధులు నిర్వహించుకుంటున్నాం.

ప్రజలకు సలహాలు; సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

గతేడాది జిల్లాలో వర్షపాతం సంతృప్తికరంగా లేక భూగర్భజలాలు క్షీణించాయి. ఈ వేసవిలో తాగునీటి కష్టాలు ఏర్పడ´వచ్చు. ప్రజలకు నీటిని వృథా చేయకుండా జాగ్రతగా వాడుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం :'చమర్తి'



చమర్తి జగన్‌మోహన్‌రాజును గజమాలతో సన్మానిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చామర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. మండల పరిధిలోని గుండ్లూరు గ్రామ పంచాయతీలో ఆదివారం సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభి వృద్ధి పరుస్తూ పట్టణాలతో సమానంగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. ప్రతి పల్లెను అభి వృద్ధి దిశగా నడిపించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో గ్రామాలలో రోడ్ల నిర్మాణం కొనసాగు తుందని చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లెను అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి నిధులను రాబడతానని తెలిపారు. అందరి కృషి, సహకారంతో రాజం పేటను అభివృద్ధి దిశగా నడిపిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో పర్యటించిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, పోలిచెరువు సంఘం చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, నంద లూరు మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.ప్రవీణ్ కుమార్, రాజంపేట క్లస్టర్ ఇన్‌ఛార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కె.సుబ్రహ్మణ్యం నాయుడు, వెంకటరమణ రాజు, పార్లమెంట్ తెలుగుయువత అధికార ప్రతినిధి పాండురాజు, బండారు రెడ్డి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక నెహ్రూ బజార్‌లోని జడ్పీ మెయిన్ హైస్కూల్లో తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 224 మంది హాజరయ్యారు. ఇందులో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు 153 మంది, గర్భకోశ వ్యాధుల పరీక్షల నిమిత్తం 22 మంది మహిళలు, ఇతర జనరల్ మెడిసిన్, రక్తహీనత తెలుపు పరీక్షల కోసం 49 మంది హాజరయ్యారన్నారు. వీరిలో కంటి సర్జరీ కోసం 23 మందిని ఎంపిక చేసి తిరుపతి అరవింద హాస్పిటల్ కు తీసుకెళ్లారు. మిగిలినవారికి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్, తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి వైద్యులు, క్యాంప్ మేనేజర్ గౌరీ శంకర్, పీలేరు పట్టణ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆయేషా ఖాతూన్, తిరుపతి రుయా హాస్పిటల్ విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, రూయా హాస్పిటల్ చీఫ్ నర్స్ లీలావతి, పీలేరు పట్టణ ప్రముఖ న్యాయవాది మహమ్మద్ అలీ, జడ్పీ మెయిన్ హైస్కూల్ హెడ్మాస్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఇతర రొటేరియన్లు హాజరయ్యారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-రాయచోటి

అన్నమయ్య కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఉదయం 10 గంటల నుండి అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

ముస్లింలంతా ఐక్యంగా ఉండాలి

- మాజీ మున్సిపల్ చైర్మన్ సలావుద్దీన్



అల్‌మేవా డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

ముస్లింలంతా ఐక్యంగా ఉండాలని మాజీ మున్సిపల్ చైర్మన్ సల్లావుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీ హాల్ సలావుద్దీన్ ఖాన్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా అల్‌మేవా కార్యకర్తల సమక్షంలో ఆల్ మేవా డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సలావుద్దీన్‌ఖాన్ మాట్లాడుతూ ముస్లింలంతా ఐక్యంగా ఉండాలని, రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అల్‌మేవా జిల్లా అధ్యక్షుడు పఠాన్ జుబేర్ అలీఖాన్ మాట్లాడుతూ మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొనే ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అల్‌మేవా మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తుందని తెలిపారు. అనంతరం అల్‌మేవా డైరీని ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అసదుల్లా మాట్లాడుతూ మైనార్టీలు చదువులో ముందుండి అన్ని రంగాల్లో పురోగ మించాలని సూచించారు. విద్యత ఉంటే ఏమైనా సాధించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జాబీర్, మాజీ కౌన్సిలర్ రషీద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెన్నూర్ అన్వర్ బాషా, టిడిపి సీనియర్ నేత మునాఫ్, కోశాధికారి సయ్యద్ సునీర్ అల్మేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అమ్జద్ బాషా, కార్యదర్శి ఎస్.ఇంతియాజ్ బాషా,సంయుక్త కార్యదర్శి హబీబుల్లా,డాక్టర్ ఇర్ఫాన్ అలీ, టిడిపి యువనేత మసూద్ అలీఖాన్, పిఎస్‌టియు జనరల్ సెక్రటరీ జకారియా, దర్గా కమిటీ సభ్యులు ఖలందర్, మహబూబ్ అలీఖాన్, మహ్మద్ అలీఖాన్, షేక్ ఇషాక్, జునైద్, మొయినుద్దీన్, డిఇఒ కార్యాలయం సిసి హబీబ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



వాహనదారుల రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

ప్రజాశక్తి-గాలివీడు

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను తప్పక పాటించాలని ఎస్ఐ పి.రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం బస్ స్టాండ్ ఆవర ణంలో వాహనాల తనిఖీలలో భాగంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. లైసెన్సుతో పాటు వాహన రికా ర్డులు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలో పట్టుబడితే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలువ ఉంచితే చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లేకపోయినా, ఒకబైక్‌పై ముగ్గురు నలుగురు వెళుతున్నా, సెల్ ఫోన్‌లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేస్తున్న వారికి అపరాదరుసుం వేస్తామని హెచ్చరించారు.



టిడిపి మహిళా శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి తనూజ

అధైర్య పడకండి అండగా ఉంటాం

ప్రజాశక్తి-పీలేరు

ప్రజలెవరూ అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉండి ఆదుకుంటామని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనుజ తెలిపారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఆమె మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన మహిళలు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, వారికి తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం మీరు చేసిన సేవలు, సహాయ సహకారాలు మరువలేనివని, అందరికీ అండగా ఉండి ఆదుకుంటామని ఉన్నారు. ఈ సందర్భంగా కొందరు మహిళా కార్యకర్తలు కొన్ని సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యలకు వెంటనే పరిష్కార మార్గం చూపాలంటూ ఎమ్మెల్యే పిఎకి ఆమె సూచించారు. కార్యక్రమంలో పురం రెడ్డమ్మ, సాధన, రమాదేవి, లక్ష్మీకాంతమ్మ, చంద్రలేఖ, చందన, మీనా, షమ, మూడే వాణి, వనిత, అనురాధ, ప్యారీజాన్, టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో తిరుపతికి చెందిన ప్రముఖ ట్రైనర్ అండ్ లీగల్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి "హౌ టు అచ్యూవ్ హ్యాపీనెస్, హెల్తీనెస్, పీస్ ఫుల్ నెస్"పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా విద్యార్థులు ఎంతో ధైర్యంగా ఉండాలని సంతోషంగా ఉండడం కోసం ఏ విధంగా ఆలోచించాలి ఎలా ప్రవర్తించాలి అని తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అండ్ కరస్పాండెంట్ ఆర్.మ్మోహన్ రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, డీన్ డాక్టర్ వివిఎన్ భాస్కర్, వివిధ విభాగాల హెచ్‌ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


లక్ష్మీప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులను సన్మానిస్తున్న ఆలయ పూజారులు

గంగమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల పరిధిలోని అంతపురం గంగమ్మ జాతర ఏర్పాట్లను ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. మార్చి 1,2వ తేదీల్లో జాతర జరుగుతున్నదున ఆలయంలో జరుగుతున్నటువంటి మరమ్మతు పనులు, పెయింటింగ్ పనులపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం జరగకుండా తాగునీరు, చలవ పందిళ్ళు, క్యూలైన్లు, స్నానపుగదులు మరుగుదొడ్లు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్, ఇఒ శ్రీనివాసులకి సూచించారు. జాతరకు వచ్చే భక్తుల జాగారం కొరకు అనేక సంస్కృతిక కార్యక్రమాలతో పాటు చెక్క భజనలు, జబర్దస్త్, రేలారే, డాన్స్ ప్రోగ్రాం తో పాటు వినోద కార్యక్రమాలు చేపట్టి భక్తులను వినోదింప చేయాలని మండల నాయకులకు సూచించారు. అనంతరం ఆలయ పూజారులు చెల్లు గంగరాజుయాదవ్ ఆధ్వర్యంలో లక్ష్మీప్రసాద్‌రెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకుడు యనమల మదనమోహన్, ఆలయ పూజారులు గురుస్వామి వెంకటేస్ యాదవ్, ఆదిమూలం రామచంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, కాలువ ఆంజనేయులు, రవిశంకర్ రాయల్, ఆర్‌కె. హేమంత్, జనార్ధన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు బిసి రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో బిసి సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న బిసి, కాపు, ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జాషువా ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తెలియజేయాలని చెప్పారు. ఆన్‌లైన్ దరఖాస్తులతో పాటు జతపరిచిన ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

హామీలను మరిచిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - వేంపల్లె

:కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచిందని ఎంపిటిసి రహంతుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్లకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేలు చేస్తామని పవన్ కల్యాణ్ ఉచిత పలుకులు పలికారని పేర్కొన్నారు. మదనపల్లెలో మహిళాపై యాసిడ్ దాడి జరిగితే యాత్రలో ఉన్నానని డిప్యూటీ సిఎం రాలేదని చెప్పారు. విజయవాడలో మ్యూజికల్ కన్సర్ట్‌కు మాత్రం యాత్ర మానుకోని డిప్యూటీ సిఎం రావడం శోచనీయం అన్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ పరిస్థితి అయోమయంగా మారిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ఉన్నపుడు కరోనా లాంటి సంక్షోభంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. కర్నూల్‌కు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని చెప్పిన పవన్ కల్యాణ్ ఎక్కడా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వ ప్రజా దృష్ట్యా పాలన చేయాలని కోరారు.

ప్రజల ప్రాణాలు బలిగొంటున్న బిజెపి

ప్రజాశక్తి - కడప

ంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసు కుంటోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్‌లోని మహాకుంభమేళాలో అక్కడి బిజెపి ప్రభుత్వ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ వేల మంది ప్రాణాలు బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల సంఖ్యను ప్రకటించిన ప్రభుత్వం, అక్కడి మృతుల సంఖ్యను దాచిపెట్టి శవాలను నిర్మానుష్య ప్రదేశాల్లో పారావేసిందని ఆరోపించారు. తాజాగా ప్రజలు ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిస లాటలో పదుల సంఖ్యలో చనిపోయా రన్నారు. కేవలం విఐపి లకు మాత్రమే గొడుగు పడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాన్య ప్రజలను ప్రాణాలు బలి ఇస్తున్నారని ఆరోపించారు. రైల్వే స్టేషన్లలో తొక్కిసలాట, కుంభమేళాలో తొక్కిసలాటలో వందలు, వేలాదిమంది అభాగ్యులు దుర్మరణం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాక్షస ప్రభుత్వాన్ని అంతమొం దించేందుకు ప్రజలందరూ మరో స్వాతంత్ర్య సమరానికి సన్నద్ధం కావాల నీ పిలుపునిచ్చారు.

మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త,కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ప్రొద్దుటూరు నుండే కాక రాజుపాలెం మండలం నుండి ప్రజలు తరలివచ్చి వైద్య సేవలు పొందారు. 350మందికిపైగా పరీక్షలు చేయించుకున్నారు. 200 మందికి పైగా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్‌బాష మాట్లాడుతూ తరచుగా వైద్య పరీక్షలు చేయించుకుంటే ప్రారంభ దశలోనే వ్యాధులను నివారించవచ్చని అన్నారు. తన అభ్యర్థనను మన్నించి శిబిరంలో వైద్యసేవలు అందించినందుకు వైద్యులకు, హోలిస్టిక్ యాజమాన్యానికి, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

యుసిఐఎల్‌లో స్వచ్ఛత పక్షోత్సవాలు

ప్రజాశక్తి - వేముల: స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆదివారం తుమ్మలపల్లెలో స్వచ్ఛతా పక్షోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని నిర్ణయించారు. యుసిఐఎల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. ఇందులో భాగంగాఅధికారులు ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చీపుర్లు చేతపట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. తుమ్మలపల్లె గ్రామస్తులు, సర్పంచ్ విజ్ఞప్తి మేరకు మబ్బుచింతలపల్లి వాగును శుభ్రం చేశారు. అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రజల విజ్ఞప్తి మేరకు మరిన్ని పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాలు ఈనెల 28 వరకు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, మైన్ ఏజెంట్ కిషోర్ భగత్, డిజిఎం మతివనన్, సిఎస్ఆర్ అధికారి డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, దినేష్ కన్నన్, విపిన్ శర్మ, అంజాద్ అలీ, రవిశంకర్, యశ్వంత్, తారక్, కో-ఆర్డినేటర్ గంగిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ టాప్‌వన్‌లో నిలవాలి
- ఫౌండర్ గురుదేవ్ రామిరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ : ప్రతి విద్యార్థీ టాప్ వన్‌లో నిలిచేందుకు ప్రయత్నం చేయాలని టికెఆర్ జీవన్ జ్యోతి ఫౌండర్ గురుదేవ్ రామ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టికెఆర్ హైస్కూల్‌లో ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్ మాట్లాడుతూ గత ఏడాది జమ్మలమడుగు పట్టణంలో, నియోజకవర్గంలో మొదటి స్థానంలో మన పాఠశాల నిలిచిందన్నారు. అదే కృషి, పట్టుదలతో విద్యార్థులందరూ చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రమశిక్షణ కలిగిన ప్రతి ఒక్కరూ జీవితంలో రాణిస్తా రన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు డిసి గురు శేఖర్ యాదవ్ మాట్లా డుతూ విలువలతో కూడిన విద్య మంచి భవిష్యత్తును ఇస్తుందని చెప్పారు. ఉజ్వల భవిష్యత్తుకు పదవ తరగతి మార్కులు దోహదపడతాయన్నారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులను గమనించి మలుచు కోవాలన్నారు. కార్యక్రమంలో 10వ తరగతి ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర లేక నష్టాల్లో ఉలవ రైతులు

- దళారీ వ్యవస్థతో నష్టపోతున్నాం
- ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతుల వేడుకోలు




నూర్పిడికి రోడ్డుపై వేసిన ఉలవలు

ప్రజాశక్తి-గాలివీడు

పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నష్టాల ఊబిలో కూరుకుపోయామని ఉలవల రైతులు ఆవేదన చెందుతున్నారు. గాలివీడు మండల పరిధిలోని 17 గ్రామాల్లో 2991 ఎకరాల్లో రైతులు ఉలవపంటను సాగు చేస్తున్నారు. రైతులు పంట పండించక మునుపు మార్కెట్‌లో ఉలవలు కిలో రూ.70లు ఉండేవని. ప్రస్తుతం పండించిన తర్వాత కిలో రూ. 35లకు విక్రయిస్తున్నారు. ఇలా రైతు పండించిన పంటకు గిట్టు బాటు ధర లేక నష్టాలనే చవిచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో దళారులు, వ్యాపారస్తులు లాభాలు చూపిస్తున్నా కష్టపడి పండించిన రైతుకు మాత్రమే మొండి చేయి మిగుతోందని అన్నారు. ఉలవ పంట సాగు చేసిన తర్వాత పంటను చేతికి రావడానికి ఒక్కో కూలీకి రూ.400లు చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. కోసిన పంటను మూడు, నాలుగు రోజుల వరకు పంట చేనులో, కళ్లం పై ఎండనిచ్చి ఆ తర్వాత కర్రలతో కొట్టిగాని, ట్రాక్టర్ తో తొక్కించి నూర్పిడి చేస్తామని చెప్పారు. నూర్పిడి చేసిన గింజలను బాగా శుభ్రపరచి రెండు మూడు రోజులు ఎండనిచ్చి తర్వాత మార్కెట్‌కు తీసుకెళితే గిట్టుబాటుధర లేక నిరాశే ఎదురవుతుందని అన్నారు.

మండల వ్యవసాయ అధికారి ఎ .గౌతమి మాట్లాడుతూ ఉలవలలో పూత, పిందే సమయంలో కాయ తొలుచు పురుగు ఎక్కువగా ఆశించి నష్టపరుస్తుందని అన్నారు. వీటి నష్టపరిచే లక్షణాలు, అనుకూల వాతావరణ పరిస్థితులు, నివారణ చర్యలు పెసర, మినుములో సూచించిన విధంగా పాటించాలని చెప్పారు. పంట పరిపక్వత దశలో కాయలు ఆకుపచ్చ నుండి పసుపు రంగుకు మారి ఎండిపోతాయని అన్నారు. క్రమేపి క్రింది నుండి పైకి ఆకులు కూడా హరితాన్ని కోలోయి పూర్తిగా రాలిపోతాయని చెప్పారు. సుమారు 80శాతం వరకు కాయలు ఎండిన తరువాత పంటను కోసినచో నాణ్యమైన దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని చెప్పారు.

రైతుకు న్యాయం జరగడం లేదు



ఉలవ పంటను పండించిన రైతుకు న్యాయం జరగడం లేదు. రైతు పండించిన ప్రతి పంటకు గిటుబాటు ధర కల్పించాలి. గిట్టుబాటు ధర కల్పించినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది. పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్‌లో రైతుకు అన్యాయమే జరుగుతుంది. ప్రభుత్వం సహకారం అందించాలి.

-బి.వెంకటరమణ, రైతు, అరవీటివాండ్లపల్లి

సబ్సిడీకి విత్తనాలు అందించాలి



ఉలవ రైతులకు ప్రభుత్వం కూడా సహకారం అందించాలి. విత్తనాలను సబ్సిడీకి అందించి పండించిన తర్వాత కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. దళారీ వ్యవస్థతో మోసపోతూనే ఉన్నాం. మార్కెట్‌లో ఓ ధర, రైతుల దగ్గర మరో ధరతో కొనుగోలు చేస్తున్నారు. నష్టాల్లో ఉన్న ఉలవ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

-కె.అన్నారెడ్డి, రైతు, అరవీటివాండ్లపల్లి

సోలార్ భూములను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని తూముకుంటలో సోలార్ కింద వెళ్లే భూములను ఆదివారం రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాసులు పరిశీలించారు. సోలార్ కోసం 500 ఎకరాలు భూసేకరణ నిమిత్తం భూమిని పరిశీలించారు. పాత పట్టా భూముంటే వాటి పరిహారం జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి పరిహారం అందించే ల చూస్తామని భూ నిర్వాసితులకు హామీ ఇచ్చారు. పట్టా అనుభవంలో ఉన్న వారికి అయితే పరిహారం ఇస్తారని, లేదు తమకు భూమే కావాలని రైతుల కోరడంతో ప్రత్యామ్నాయంగా స్థలాన్ని చూపిస్తే పట్టాలు ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ జె .భాగ్యలత పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, ఎఎస్ఐ ఆంజనేయరెడ్డి, ఆర్ఐ బాలాజీ, సర్వేయర్ మురళినాయక్, విఆర్ఒ యేసురత్నం, తుమ్ముగుంట భూని ర్వాసితులు, ప్రకాష్‌నగర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.


సోలార్ భూ బాధితులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ, తహశీల్దార్

నాణ్యమైన విద్యాబోధన..అత్యుత్తమ ఫలితాలే లక్ష్యం

క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సాహం
ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్





ప్రజాశక్తి - బి.కొత్తకోట

నాణ్యమైన విద్యాబోధన, అత్యుత్తమ ఫలితాలకు, క్రమశిక్షణకు కేరాఫ్‌గా తంబళ్లపల్లె పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రసిద్ధిగాంచిందని ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే కోర్సులు తమ కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ గుర్తింపు, అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన, అధునాతనమైన ల్యాబ్ సౌకర్యం మా కళాశాల ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా తమ కళాశాలలో బికామ్ (సిఎ కంప్యూటర్ అప్లికేషన్స్), బిసిఎ కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి మ్యాథమెటిక్స్ గ్రూపులో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ గ్రూపులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రతి సెమిస్టరులో ప్రతి గ్రూపులో విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకా రణమన్నారు. తమ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలను తమ కళాశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8309995387, 08582-294123 అనే నెంబర్లను సంప్రదించాలని కోరారు.

చికెన్‌కు బర్డ్ ఫ్లూ దెబ్బ

తగ్గిన విక్రయాలు
మటన్, ఫిష్‌కు పెరిగిన డిమాండ్


వెలవెల బోతున్న చికెన్ దుకాణం, చేపలు కొంటున్న ప్రజలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

బర్డ్ ఫ్లూ కలకలం చికెన్ విక్రయాలపై ప్రభావం చూపుతోంది. నిన్న, మొన్నటి వరకు గోదావరి జిల్లాలను వణికించిన బర్డ్ ఫ్లూ ఇప్పుడు జిల్లాకు పాకింది. బర్డ్‌ఫ్లూ లక్షణాలతో వేల సంఖ్యలో బ్రాయిలర్ కోళ్ల మృత్యువాత పడడంతో చికెన్ కొనుగోలు చేసేందుకు ప్రజలు వెనుకాడు తున్నారు. బర్డ్ ఫ్లూ అని నిర్ధారణ కాకపోయినప్ప టికీ ఒకే కోళ్ల ఫారంలో వేల సంఖ్యలో కోళ్ల మృ త్యువాత పడడం ఆందోళనకు దారి తీసింది. అధికారులు సైతం చికెన్, గుడ్లు తినడం కొంతకాలం ఆపేయాలంటూ సూచన చేస్తున్న క్రమంలో పౌల్ట్రీ పరిశ్రమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. గ్రామాలలో ఎక్కువ శాతం నాటుకోడి చికెన్ తింటున్నారు. నాటుకోడి మటన్‌తో సమానంగా విక్రయిస్తున్నారు. నాటుకోడి మాంసంలో రూ.750 బాగా మటన్ రూ .800కు విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలు ఎక్కువగా చికెన్ తినే అలవాటు ఉండటంతో తల్లిదండ్రులు పిల్లల కోసం మటన్‌తోపాటు నాటుకోడి కొనుగోలు చేస్తున్నారు.

మటన్, ఫిష్‌కు డిమాండ్

బర్డ్ ఫ్లూ ప్రభావంతో చికెన్ కొనుగోలు చేసేందుకు ప్రజలు వెనుకాడుతున్న నేపథ్యంలో కోళ్ల రవాణా నిలిచిపోయింది. ఉన్న కోళ్లను అవే ధరలకు విక్రయిస్తున్నారు. బ్రాయిలర్ చికెన్ రూ.180 నుంచి వరకు విక్రయిస్తున్నారు. రెస్టారెంట్లు, హోటళ్లలో సైతం చికెన్ ఆర్డర్లు చేసేందుకు భోజన ప్రియులు వెనుకా డుతున్నారు. దీనితో కొంచెం ధర ఎక్కువైనా మటన్, ఫిష్, ఫ్రాన్స్‌తో కూడిన ఆహార పదార్థాలనే ఆర్డరు చేస్తున్నారు. దీంతో మటన్, ఫిష్, ప్రాన్స్ విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి.

బర్డ్ ఫ్లూను లెక్కచేయని మద్యం ప్రియులు

వైన్ షాపుల వద్ద స్నాక్స్ పాయింట్లు, పలు హోటళ్లలో ఇంకా చికెన్ వంటకాలను తయారు చేస్తున్న క్రమంలో విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. మద్యం ప్రియులు మందులోకి ఎక్కువగా చికెన్ పకోడా, కబాబ్‌లుకొనుగోలు చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ మమ్మల్ని ఏం చేస్తుందిలే అంటూ మందుబాబులు మాత్రం తినడం మానలేదు.

మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి

ప్రజాశక్తి - కడప అర్బన్

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ మాజీ ఇన్‌ఛార్జి సయ్యద్ గౌస్ పీర్ అన్నారు. ఆదివారం నగరంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వక్ఫ్ బిల్లులో చాల లోపాలున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిగా ఆ బిల్లు సవరణను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. అనాదిగా వస్తున్న వాక్స్ బోర్డ్ ఆస్తుల విషయంలో బిజెపి ప్రభుత్వం కుట్రపన్నుతోందన్నారు. వక్ఫ్ ఆస్తులను కొంతమంది కార్పొరేట్ బడా బాబులకు ధారా దత్తం చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. వక్ఫ్ ఆస్తులలో ప్రభుత్వాల జోక్యం తగదన్నారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం మైనారిటీలు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారని, బడుగు, బలహీన వర్గాల కన్నా ముస్లిం మైనారిటీ వెనకబడి ఉన్నారని తెలిపారు. ముస్లిం మైనార్టీ సమాజ అభివృద్ధికి ఈ వక్ఫ్ ఆస్తులు ఉపయోగపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ సయ్యద్ బాబు బాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తార్, సిపిఎం నగర నాయకులు చంద్రారెడ్డి, జాకీర్ మౌలానా, తాహిర్, మహ్మద్ అలీలు, ముస్లిము మైనార్టీలు పాల్గొన్నారు.

అప్పనపల్లెలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- ఖాజీపేట

మండల పరిధిలోని అప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కడపకు చెందిన ప్రముఖ సన్ రైజ్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎం డి. జనరల్ సర్జన్ వైద్యులు, డాక్టర్ విజయ విజయ భాస్కర్ రెడ్డితో పాటు, పలు విభాగాలకు చెందిన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరానికి దాదాపు 200 మందికి పైగా రోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎమ్‌డి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం గ్రామీణలకు అందించాలన్న ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వైద్యులు ములపాకు పవన్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


మత్స్యకారుల సమస్యలను తెలుసుకుంటున్న జగన్మోహన్‌రాజు

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం :'చమర్తి'

ప్రజాశక్తి-నందలూరు

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కోనాపురం, వెంకటాయం పేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మునక ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను అతి త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. మత్స్యకారులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్యనాయుడు, టిడిపి నాయకులు బాపనయ్య నాయుడు, కోవూరు సుబ్ర హ్మణ్యం నాయుడు, నాగేశ్వరనాయుడు, ప్రసాద్, గ్రామస్తులు నాయుడు,వెంకటేష్, వెంకటర మణ, పెంచలయ్య,శీను కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆష్టి ఆస్టిర్ ఐటి సొల్యూషన్స్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌కు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. వారిలో పది మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ అర్కాట వేముల హరినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఆరో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు పాల్గొని ఉద్యోగాలు సాధించారన్నారు. విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసే లోపే మరిన్ని కంపెనీలు కళాశాలకు తీసుకువచ్చి క్యాంపస్ డ్రైవ్ల నిర్వహించి డిగ్రీతో పాటు ఉద్యోగంతో బయటకు పోయేలా చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్‌లు , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారదా భవాని, పృథ్వి నారాయణ, కళాశాల కో-ఆర్డినేటర్ పి గౌరీ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

శిల్పారామంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం కోలా ప్రసాద్ వారి సహకారంతో మనూస్ డ్యాన్స్ అకాడమీ, కదిరి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, డాన్స్ మాస్టర్ మనోహర్, కోలా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత,పరిసరాల శుభ్రతను పాటించాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి మురళీధర్‌మూర్తి అన్నారు. బిసి బాలికల వసతి గృహంలో ఆదివారం బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, కీటక జనిత వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడు వాపు, బోదకాలు వ్యాధుల గురించి వివరించారు. దోమల ద్వార వ్యాపించే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి మనోరాణి, సిఒ సుబ్బారెడ్డి,ఆరోగ్య సహాయకులు శ్రీనివాసులు, ఎఎన్ఎం ఆషాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రీరంగనాథ స్వామి చరిత్ర పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -పులివెందుల టౌన్

పులివెందులలో కొలువైన మధ్యరంగ క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ రంగనాథ స్వామి చరిత్ర పుస్తకాన్ని ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఇఒకొట్టే వెంకట రమణ ఆదివారం ఆవిష్కరించారు. 1929లో కీ.శే.లగిశెట్టి వెంకటరమణయ్య రచించిన పులివెందుల చరిత్ర పుస్తకం ఆధారంగా సీనియర్ జర్నలిస్ట్ రచయిత అల్లం రంగనాయకులు రాయల్ తాను సేకరించిన చారిత్రక అంశాలను, మరిన్ని నూతన విషయాలను తీర్చిదిద్ది మళ్లీ పుస్తకాన్ని నూతనంగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం ఈ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులకు మూలాధారమైన శ్రీ రంగనాథ స్వామి కథను ,అలాగే పులివెందుల చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని రూపొందించిన రచయిత అల్లం రంగనాయకులు రాయల్‌ను అభినందించారు. ఈ పుస్తకం తీసుకురావడానికి కృషిచేసిన కీర్తిశేషులు రచయిత లగిసెట్టి వెంకటరమణయ్య మనుమళుని లగిశెట్టి వెంకట వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్దన్ బాబు, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులను అభినందించి సన్మానించారు. కార్యక్రమాల్లో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణరాజ్ శర్మ, చల్ల నారాయణస్వామి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, మాజీ చైర్మన్ పద్ధతి నారాయణ, ఆలయ పాలకమండలి సభ్యులు మాధవాచారి, మల్లికార్జున శెట్టి, సీనియర్ జర్నలిస్ట్ ఓం ప్రకాష్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రేమోన్మాదికి ఉరిశిక్ష వేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రభుత్వాలు మారినా మహిళల మీద దాడులు ఆగలేదని, మహిళల భద్రతకున్న చట్టాలు కఠినంగా అమలుచేయాలని అన్నమయ్య జిల్లాలో గాయత్రి ముఖం మీద యాసిడ్, కత్తితో దాడి చేసిన ప్రేమోన్మాది గణేష్‌ను ఉరి తీయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ప్రతి గంటకు 17 మంది మీద హత్యాచారం, మానభంగం, హత్య లైంగిక వేధింపులు తీవ్రతరం అవుతున్నాయని వాపోయారు. వాటిని అదుపు చేయా ల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో మరిన్ని దాడులు చోటు చేసుకు ంటున్నాయని చెప్పారు. ఇదే దుస్థితి కొనసాగితే మహిళలను మ్యూజియంలో చూసే పరిస్థితి వస్తుందన్నారు. మరోవైపు మహిళలకు రక్షణ ఇవ్వలేని ప్రభు త్వాలు జనాభాను పెంచండి ఆదేశాలు ఇవ్వడంసరైనది కాదన్నారు. గణేష్‌ను అరెస్ట్‌తో సరిపెట్టకుండా మరో ఉన్మాది తయారుగాకుండా ఉరిశిక్ష వేయాలని కోరారు. సమావేశంలో పట్టణ నాయకులు సురేంద్ర రెడ్డి, ఇసాక్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం మదనపల్లె రూరల్ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..వాల్మీకిపురం మండలం, చింతపర్తికు వెంకటరమణ భార్య భవాని టైలర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వెళ్లి తన వృత్తికి సంబంధించిన ముడి సరుకు కొనుగోలు చేసి స్వగ్రామానికి బయలుదేరింది. ఇదే సమయంలో చింతపర్తి గ్రామానికే చెందిన వెంకటరమణ కుమారుడు శివప్రసాద్, భాస్కర్ కుమారుడు చందు ద్విచక్ర వాహనంలో మద న పల్లికి బయలుదేరారు. మార్గమధ్యంలోని పూలవండ్లపల్లి క్రాస్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రం గా గాయపడటంతో గమనించిన స్థానికులు బాధితులను 108లో మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శివప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.